పత్రికాప్రకటన కాకినాడ, 21.5.2019

సమగ్రమైన ఏర్పాట్లు, పటిష్టమైన ప్రణాళికలతో కౌంటింగ్ ప్రక్రియను విజయవంతం చేయాలని ఎన్నికల కమీషన్ సెంట్రల్ అబ్జర్వర్ వినోద్ ఝుస్తీ జిల్లా కలెక్టర్లు, ఎస్పిలు, రిటర్నింగ్ అధికారులను కోరారు.

మంగళవారం రాత్రి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి గోపాలకృష్ణ ద్వివేది, సెంట్రల్ అబ్జర్వర్ వినోద్ ఝుస్తీ సంయుక్తంగా జిల్లా కలెక్టర్లు, ఎస్పిలు, రిటర్నింగ్ అధికారులు, కౌంటింగ్ పరిశీలకులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల వారిగా కౌంటింగ్ ఏర్పాట్లను సమీక్షించి, ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎదురైయ్యే ప్రత్యేక పరిస్థితులలో అనుసరించాల్సిన విధివిధానాలను తెలియజేశారు. ఈ సందర్భంగా సెంట్రల్ అబ్జర్వర్ వినోద్ ఝుస్తీ మాట్లాడుతూ రాష్ట్రంలో కౌంటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు చేపట్టిన ఏర్పాట్ల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పోలింగ్‌కు ముందు ఓటరు జాబితాల శుద్దీకరణలో జిల్లా ఎన్నికల అధికారులు ప్రశంసనీయమైన కృషి చేశారని, అదే స్ఫూర్తితో పటిష్టమైన ప్రణాళిక, ఏర్పాట్లతో కౌంటింగ్ ప్రక్రియను స్వచ్ఛమైన శైలిలో విజయవంతం చేయాలని కోరారు. అలాగే కౌంటింగ్ సందర్భంగా తరచుగా ఎదురైయ్యే సమస్యలు, సందేహాలను ప్రస్తావించి, అటువంటి పరిస్థితులను ఏవిధంగా పరిష్కారించాలనే అంశాలను ఆయన ఎన్నికల అధికారులకు వివరించారు. కౌంటింగ్ నిర్వహణపై అభ్యర్థులు, ఏజెంట్లకు పూర్తి అవగాహన కల్పించి, అనవసరమైన అపోహలు, ఆందోళనలకు గురి కాకుండా చూడాలని సూచించారు. అభ్యర్థులు, ఏజెంట్లు కౌంటింగ్ సెంటర్లకు ప్రిసైడింగ్ అధికారులు సంతంకం చేసిన ఫారమ్-17సి పత్రాలు తప్ప, సెల్‌ఫోన్‌లు, పెన్‌లుతో సహా మరే ఇతర వస్తువులు తీసుకురాకూడదని వారికి స్పషంగా తెలియజేశాయని సూచించారు. కౌంటింగ్ ప్రక్రియను సజావుగా పూర్తి చేయడంతో పాటు, ఫలితాల ప్రకటన అనంతరం ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్లు, ఎస్పిలను కోరారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా, ఎస్పిలు విశాల్‌గున్నీ, షిమోషి బాజ్‌పాయ్, పార్లమెంట్, అసెంబ్లీ నియోజక వర్గాల కౌంటింగ్ అబ్జర్వులు, రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)